# జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం





## - వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ

కనిగిరి స్వర్ణ సాగరం మే 23

పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు వైయస్ఆర్ సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 28న పొదిలి వేలం కేంద్రానికి రానున్నారు.కావున మన కనిగిరి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో పాల్గొని జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో మండల నాయకులు,కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మాయ మాటలతో, అబద్దాలతో రైతులను చిన్నచూపు చూడటం సీఎం చంద్రబాబుకు అలవాటేనన్నారు.గత ఏడాది పొగాకు క్వింటా రూ. 34,000 నుంచి 35,000 మధ్య కొనుగోలు చేయటం రైతులు బాగుపడ్డారని, నేడు క్వింటా రూ 24,000 కు కూడా కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు.రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి జగనన్న వ్యవసాయాన్ని పండగ చేస్తే, కూటమి ప్రభుత్వం,చంద్రబాబు వ్యవసాయం దండగ అనే రీతిలో పాలన కొనసాగిస్తూ రైతులను పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని దద్దాల నారాయణ విమర్శించారు.పొగాకు పండించిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని,మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయాలనిఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు.ఈసమావేశంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,మేకల శ్రీనివాసులు ,గంగసాని హుస్సేన్ రెడ్డి,యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, తమ్మనేని సుజాత రెడ్డి,పులి శాంతిరెడ్డి, సిరువ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ,దాదిరెడ్డి మాల కొండారెడ్డి, యర్రబల్లి దేవరాజ్ , దాసరి మురళి, మాణిక్యాలరావు, నాగమణి,షకీలా,నాగూర్ బి,వైసీపీ శ్రేణులు పాల్గొన్నరు.

# స్వామి వారి అన్నదానం కు సంరక్షణ ట్రస్ట్ కి విరాళం



కాణిపాకం ,మే 23 స్వర్ణ సాగరం

స్వామి వారి అన్నదాన , గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం ,కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి విరాళం 1,25,000 రూపాయలు, మరియు దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం 1,25,000 రూపాయలు, మొత్తం 2,50,000 దాత అనిల్ కుమార్ సునీత , చెన్నై వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

# ప్రసన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగన్

నెల్లూరు స్వర్ణ సాగరం మే23



కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేతికి గురువారం శస్త్ర చికిత్స చేశారు. ఈ విషయమై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి నేరుగా ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ప్రసన్న కుమార్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మాజీ ముఖ్యమంత్రి ఆకాంక్షించార

# గణనాధుని సేవలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



కాణిపాకం, మే 23 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# కోడూరు 2లో భూ రీ సర్వే రైతులకు విజ్ఞప్తి చేసిన సర్వే టీం

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 23



మండలంలోని కోడూరు బిట్ 2 రీ సర్వే రెండవ ఫేసులో సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రీ సర్వే ప్రక్రియను నెల్లూరు రఘురామరాజు మరియు ఆర్డీవో ఆఫీసుకు చెందినడిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేసత్యనారాయణ రెడ్డి తోటపల్లి గూడూరు మండల సర్వే ఎస్ కే మహబూబ్ బాషా హాజరై జరుగు విధానాన్ని వివరించారు .గ్రామ రైతులు వారి వారి భూ వివరాలు కొలతలు డాక్యుమెంట్లు సర్వేయర్లకి ఇచ్చి భూముల దగ్గర ఉండి సర్వే చేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు

# వైభవంగా కుంభాభిషేకం మహోత్సవం





పెళ్లకూరు స్వర్ణసాగరం మే 23.

మండలంలోని చిల్లకూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చెంచమ్మ తల్లి ఆలయం నందు గురువారం కుంభాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి, ఆలయ ప్రాంగణ చలువ పందిళ్లతో అందంగా ఏర్పాటు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ప్రభావతమ్మ స్థానిక ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, శ్రీదేవి జడ్పిటిసి సభ్యురాలు నందం ప్రిస్కిల్లా, వెంకటేశ్వర్లు దంపతులు ఆలయ అర్చకులతో కలిసి మహా హోమం నిర్వహించారు. వేద పండితుల మంత్రాచారణలు నడుమ ప్రత్యేక పూజలు చేశారు. మంగళ వాయిద్యములు, మేళ తాళాలు, మహా హోమం నిర్వహించి ఆలయ అర్చకులు అమ్మవారికి దోపదీప నైవేద్యముల సమర్పించారు. నూతన ఆలయంలోకి గోమాత ప్రవేశం కల్పించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, ఆలయ అర్చకుడు ప్రశాంత్, గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి, శ్రీరాముల రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, వెంకటరత్నం, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# జర్నలిస్టులు కృషి ప్రశంసనీయం



## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

కనిగిరి స్వర్ణసాగరం మే 23

ప్రజల సమస్యలను నిరంతరం పత్రికల ద్వారా అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొస్తూ వాటిని పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులు కృషి ప్రశంసనీయమని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.శుక్రవారం ఒంగోలులో జరిగిన ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మహాసభకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ప్రజా ప్రతినిధులుగా తమ వంతు పాత్ర పోషిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# పేద వర్గాల కోసం న్యాయ సేవాధికార సంస్థ

## న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ న్యాయమూర్తి వాణి.

బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణసాగరం మే 23





మండలం లోని పంచేడు గ్రామంలో శుక్రవారంన్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె. వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి కె.వాణి మాట్లాడుతూ న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా న్యాయ విజ్ఞాన సదస్సులను గ్రామాలలో ఏర్పాటు చేసి పేద ప్రజలకు చట్టాలపై అవగాహనా కల్పించడమే కాకుండా ప్రభుత్వం ద్వారా సహాయం చేయడం కూడా జరుగుతుందని ఆమె తెలియజేశారు.పేద ప్రజలకు అన్యాయం జరిగితే డి ఎల్ ఎస్ ఏ దృష్టికి తీసుకొచ్చి సహాయం పొందవచ్చు అని ఆమె తెలియజేసారు. న్యాయ సమస్యలు పరిష్కారం కొరకు 15100టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తామన్నాను. మహిళల యొక్క హక్కులు, భాల్య వివాహాలు, బాల కార్మికుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రజల వద్ద నుంచి పలు సమస్యలు పై అర్జీలు స్వీకరించి వెంటనే సంభంధిత అధికారులకు అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు మూరంరెడ్డి సుబ్బారెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎం. పి. డి. ఓ. శ్రీహరి, ఎస్. సంతోష్ రెడ్డి, ఏ. పి. ఎం. శ్రీధర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోపాలకృష్ణ నర్సరీ క్లాస్ రూమ్ను ప్రారంభించిన అపస్మా రాష్ట్ర అడ్వైజర్



బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణసాగరం మే23

బుచ్చిరెడ్డిపాలెం శ్రీగోపాలకృష్ణయ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం నర్సరీ ఏసీ క్రాస్ షోరూమ్ ను అపస్మా రాష్ట్ర అడ్వైజర్ వెంకటరామయ్య స్థానిక టిడిపి నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డిప్రారంభించారు ఈ కార్యక్రమంలో అపస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు హరిబాబు కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు దయాకర్ రెడ్డి కార్యదర్శి మల్లేశ్వర్ రెడ్డి గౌరవ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్ డెల్టా పబ్లికేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు

# ఆకర్షణగా నిలిచిన హనుమాన్ బైక్ ర్యాలీ

బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణసాగరం మే 23



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బుచ్చిరెడ్డిపాలెం లో బైకుర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యువత హనుమంతుని కీర్తిస్తూ నినాదాలు చేశారు. యువకులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీ లో పాల్గొని హనుమంతుని పట్ల తమ భక్తి భావాన్ని చాటుకున్నారు ఈ బైక్ ర్యాలీ స్థానికంగా ఆకర్షించింది

# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





**కనిగిరి స్వర్ణ సాగరం మే 23**

కనిగిరి పట్టణంలోని రామాలయం వీధిలో కొలువైన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ శుక్రవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి నుండి హనుమాన్ జయంతి వరకు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు హనుమాన్ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ఈ ప్రాంతంలో కరువు, కాటకాలు లేకుండా చల్లగా దీవించాలని స్వామిని వేడుకున్నట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు కౌన్సిలర్ దాసరి మురళి, గోనుగుంట్ల పవన్ కుమార్, నరేష్ మరియు విజేత కాలేజీ కరస్పాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు అవగాహన ఏర్పరిచిన మహిళా శిశు సంక్షేమ

**రేణిగుంట స్వర్ణ సాగరం మే 23**





ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో అన్నాస్వామి పల్లి మరియు ఇందిరానగర్ అంగనవాడీలా నందు కిశోర బాలికల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగనవాడి సూపర్వైజర్ హేమావతి మాట్లాడుతూ కిశోర బాలికలు హై స్కూల్ స్థాయి నుంచి గోల్ అనేది సెట్ చేసుకోవాలి, ఆ గోల్ ప్రకారంగా వారి కలలను సాకారం చేసుకోవాలి, బాలికలు బాగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా విద్యను కొనసాగించాలని తెలియజేశారు. మహిళా సంరక్షణ కార్యదర్శి షర్మిల మాట్లాడుతూ ఆడ మగ ఇద్దరూ సమానమే, ఎందులోనూ అమ్మాయిలు తక్కువ కాదు, అన్ని రంగాలలోనూ ఆడపిల్లలు ముందున్నారు అని కొనియాడారు. ప్రగతి రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ అమ్మాయికి 18 సంవత్సరాల పూర్తి కావాలి, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కావాలి అప్పుడే వివాహం చేసుకోవాలి, అలా కాదని చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల ముఖ్యంగా ఆడపిల్లల్లో శారీరక, మానసిక, ఎదుగుదల ఉండదు. పుట్టబోయే పిల్లలు అంగవైకల్యంగా పిల్లలు పుడతారు. ఇలా చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల ముఖ్యంగా పిల్లలు వాళ్ల బాల్యాన్ని కోల్పోతున్నారు. 2006లో బాల్య వివాహాల నియంత్రణ చట్టం వచ్చింది. ఆ చట్ట ప్రకారం ఎవరైనా చిన్న వయసులో పెళ్లి చేసుకుంటే రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారు అని తెలియజేశారు. ఏఎన్ఎం ఆనంద్ కుమారి గారు మాట్లాడుతూ నేటి కిషోర్ బాలికలే కాబోయే తల్లులు కాబట్టి కిశోర బాలికలలో ఎక్కువ రక్తహీనత ఉన్నది కావున మనకు అందుబాటులో దొరికే పౌష్టిక ఆహారం తినాలి. అలా తినడం వల్ల మనం ఆరోగ్యంగా ఇతర వ్యాధులు ఏవి మన దగ్గరికి రావు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ గుర్రమ్మ, కోమల, ఆశా వర్కర్ ముని పూర్ణ, అంగన్వాడి హెల్పర్ చెంచమ్మ, అమరావతి, తల్లులు మరియు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# జన సేన పార్టీలో సభ్యత్వం.

**నాయుడుపేట, స్వర్ణ సాగరం మే 23.**

జన సేన పార్టీ అధ్యక్షుడు మరియు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సూళ్లూరుపేట నియోజక వర్గంలో జన సేన పార్టీలో అనేక మంది సభ్యత్వం తీసుకున్నారు.సభ్యత్వం తీసుకున్నవారికి 5 లక్షల ఆరోగ్య భీమ మరియు 50000 రూపాయలు మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని నియోజక వర్గ జన సేన లీడర్ ఉయ్యాల ప్రవీణ్ తెలియజేసారు.అనేక మంది ఎంతో ఉత్సాహంతో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# వేడుకగా భకాసుర బండి కుంభం కార్యక్రమం



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 23**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం చీకూరుపల్లి గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ దేవస్థానం ముందు ఏటా జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా హరికథ కార్యక్రమం నిర్వహిస్తూ శుక్రవారం భకాసుర బండి కుంభం కార్యక్రమం చేపట్టారు.ముందుగా పూలు మామిడి ఆకులతో అలంకరించిన బండికి గ్రామస్తులు పూజలు నిర్వహించి భీముని వేశధారి బండి పైనుండి అరుస్తూ మేళం కొట్టుకుంటూ ముందుకు సాగారు.గ్రామస్తులు పిండివంటలతో కుంభం తీసుకువచ్చి దీపాలు వెలిగించి బండి చుట్టూ ప్రదక్షిణలు చేసి బండిలో వేయడం జరిగింది.ఈ బండి కుంభం కార్యక్రమం చీకూరుపల్లి,కె.జి.సత్రం, సి.ఆర్.కాలనీ,కల్లూరుపల్లి,పమినివాండ్లఊరు,కాటప్పగారిపల్లి గ్రామాల మీదుగా సాగింది.గురువారం రాత్రి నుండి మహాభారతం తమిళ నాటకం జరుగునని నిర్వాహకులు తెలిపారు.

# ప్రమాదాగ్నికి ప్రాణం కోల్పోయిన గృహిణి



**రేణిగుంట స్వర్ణ సాగరం మే 23**

వెదుళ్లచెరువు ఎస్టీ కాలనీలో వంట చేస్తూ ప్రమాదవశాత్తు చీర చెంగు కు మంట చెలరేగి మంటల్లో చిక్కుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంఘటన రేణిగుంట మండలం వెదుళ్లచెరువు లో చోటు చేసుకొంది. ఫిర్యాదుదారుడు టి.ధనంజయ, వెదుళ్లచెరువు ఎస్టీ కాలనీ, రేణిగుంట మండలం అను అతను రేణిగుంట పోలీస్ స్టేషన్ కి రాబడి తన అక్క అయిన బి.రాణెమ్మ 43 సం వయస్సుగల గృహిణి 20-5-2025 న ఉదయం 7-30 గంటలకు తన ఇంట్లో గ్యాస్ స్టవ్‌లో వంట చేస్తుండగా, ప్రమాదవశాత్తు ఆమె చీర మంటల్లో చిక్కుకుందని, ఆమె కేకలు విన్న ఆమె బావమరిది మరియు మరికొందరు గ్రామస్తులు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పారు, ఫలితంగా అతని సోదరి బి.రాణెమ్మకు కాలిన గాయాలు అయ్యాయి, వెంటనే ఆమెను చికిత్స కోసం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ 23-5-2025న మధ్యాహ్నం 1-35 గంటలకు ఆసుపత్రిలో మరణించారు అని పిర్యాదు ఇచ్చినట్టు పోలీసులు తెలిపారు. సదరు ఫిర్యాద్దారుడు మేరకు వాసి టి పార్వతమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

# సర్క్యులర్ 1/2019 విడుదల చేయడం హర్షనీయం:ఆర్టీసీ ఎన్ఎంయూఏ నాయకులు



**చిత్తూరు,స్వర్ణ సాగరం, మే 23**

ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది ఉద్యోగ భద్రత విషయంగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సర్క్యులర్ - 1/2019 ను విడుదల చేయడం హర్షనీయమని ఏపీఎస్ఆర్టీసీ చిత్తూరు - 2 వ డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ( ఎన్ఎంయుఏ ) అధ్యక్షులు జే హరిబాబు తెలిపారు. ఉద్యోగ భద్రతపై సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ... ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో చిత్తూరు ఆర్టీసీ రెండవ డిపో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ చిత్తూరు 1 వ డిపో ఎన్ఎంయుఏ అధ్యక్ష, కార్యదర్శులు జే హరిబాబు, జిఎస్ కుమార్ మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాలుగా తమ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫలితంగానే నేడు ఉద్యోగ భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని దాదాపు 48 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. తమ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎంయుఏ సుదీర్ఘ పోరాటం చేసిందని తెలిపారు. ప్రధానంగా 19 డిమాండ్లపై వివిధ రకాలుగా ఆందోళనలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేస్తే.... అందులో ఉద్యోగ భద్రత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. మిగిలిన డిమాండ్లను కూడా త్వరలోనే పరిష్కరించుకునేందుకు సమాయత్తమవుతున్నట్లు వివరించారు. అందులో ముఖ్యంగా ఏపీఎస్ఆర్టీసీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు, పెన్షన్ల మంజూరు, ఆన్ కాల్ డ్రైవర్లు, గ్యారేజ్ కార్మికుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే విద్యుత్ బస్సుల కొనుగోలు తదితర సమస్యల పరిష్కారంపై రానున్న రోజుల్లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ ఉపాధ్యక్షుడు టీడీ నాయుడు, సంయుక్త కార్యదర్శి రవీంద్రనాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జిఆర్ హెచ్ చంద్ర, కోశాధికారి పిబి చంద్ర, గ్యారేజీ అధ్యక్షులు నరేష్, కార్యదర్శి గణేష్ బాబుతో పాటు పెద్ద ఎత్తున ఎన్ఎంయుఏ సభ్యులు, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# "ఏ పీ ఎల్ డి ఏ చైర్మన్ రాజకీయ పదవి కాదు"



## రైతులు ఎన్నుకున్న పార్టీ హైకోర్టు తీర్పును స్వాగతించిన చైర్మన్ విజయ్ కుమార్

**నెల్లూరు స్వర్ణ సాగరం మే23**

ఏ పీ ఎల్ డి ఏ చైర్మన్ రాజకీయ పదవి కాదని రైతులు ఎన్నుకున్న పదవని ఈ విషయం హైకోర్టు స్పష్టం చేసినట్లుడి ఎల్ డి ఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూజిల్లా రైతు సంఘాల నుంచి చైర్మన్ ను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం నిధులు ఈ సంస్థకు అందుతాయన్నారుప్రభుత్వాలు మారిన వెంటనే రాజకీయ రంగు పులవడందురదృష్టకరమన్నారు.ఈ విషయమై హైకోర్టును ఆశ్రయించడంతోఈ పదవి రాజకీయ పదవి కాదని రైతులు ఎన్నుకున్న పదవిగా స్పష్టం చేసినట్లు విజయ్ కుమార్ తెలిపారు ఐదు సంవత్సరాలు పదవులు కొనసాగించవచ్చని హైకోర్టు తీర్పునివ్వడం పట్ల ఆయన స్వాగతించారు.న్యాయస్థానం సరైనతీర్పు రావడం పట్ల ధన్యవాదాలు తెలిపారు

# జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారికి ఘనంగా రావణసేవ

**కోవూరు, స్వర్ణ సాగరం,మే 23:**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేడుకగా రావణసేవ నిర్వహించారు. ఈ అద్భుతమైన ఉత్సవంలో స్వామి, అమ్మవార్లను రావణుడిపై కొలువుతీర్చి, విశేష పూలతో సుందరంగా అలంకరించారు .వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ సేవను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు దేవేరులను దర్శించుకొని పునీతులయ్యారు.ఈ కార్యక్రమానికి ఆలయ ఈవో అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శివగంగాప్రసాద్ స్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, మాజీ ట్రస్టీ శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, సభ్యులు నందకుమార్ తదితరులు హాజరై కార్యక్రమాలను పర్యవేక్షించారు.రావణసేవతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఉదయం తిరుచాఉత్సవం కూడా ఘనంగా జరిగింది. ఈ వేడుకలు ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.

# భర్త అత్త వేధింపులతో వివాహిత హత్మహత్య

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 23**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని తంబుగానిపల్లి పంచాయతీ కొత్త వెంకటాపురం గ్రామానికి చెందిన నందిని వయసు 21 సంవత్సరములు, (భర్త )ఉదయ్ కిరణ్ ఈమె శుక్రవారం ఉదయం 7:30 గంటలకు ఇంటిలో ఎవరూ లేని సమయంలో లోపల గడయపెట్టుకొని ఇంటిలో ఉన్న బీరువా కొక్కికి చున్నితో ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. ఇంటి లోపల ఏదో శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు మెయిన్ డోర్ పగలగొట్టి ఉరి నుండి పక్కకు తీసి బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈమె ఉరి వేసుకోవడానికి కారణం భర్త ఉదయ్ కిరణ్ అత్త బుజ్జి పెళ్లయి మూడు సంవత్సరాలు పైబడిన ఇంతవరకు పిల్లలు పుట్టలేదని ఈమెను శారీరకంగా మానసికంగా వేధించడంతో జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకున్నట్లు నందిని తల్లి లావణ్య, తండ్రి రెడ్డప్ప తెలిపారు. వీరిది పెనుమూరు మండలం మఠంపల్లి గ్రామం. నందిని తల్లి లావణ్య ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేసినట్లు, ఈ కేసు నందు ముద్దాయిలుగా ఉదయ్ కిరణ్, బుజ్జి లను ముద్దాయిలుగా చేర్చినట్లు సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.

# అమ్మాయి ఆచూకీ కోసం పోలీసులకు పిర్యాదు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 23**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని నలగాంపల్లి పంచాయతీ పిడివి కండ్రిగ గ్రామానికి చెందిన వీర వసంతరావు కుమార్తె కీర్తి శ్రీ వయస్సు 19 సంవత్సరములు, ఈ అమ్మాయి గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి కనబడడం లేదని వీరి తండ్రి వీర వసంతరావు బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు

